ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025 5
శ్రీ సత్యసాయి

ఇంటర్ ఫలితాల్లో మెరుగుదల

◆ ద్వితీయ సంవత్సరంలో అనంత 13వ స్థానం
◆ సత్యసాయి 21వ స్థానం
◆ సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం నాడు విడుదల అయ్యాయి. ఇందులో అనంతపురం జిల్లా కొంత మెరుగ్గా ఉండగా సత్యసాయి జిల్లా వెనుకబడింది. ద్వితీయ సంవత్సరంలో అనంతపురం జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలో ఉండగా, సత్యసాయి జిల్లా 21వ స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరంలో అనంతపురం జిల్లా 17వ స్థానంలో నిలిచింది. సత్యసాయి జిల్లా 24వ స్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే ఫలితాల్లో కొంత మెరుగుదల ఉంది. రాష్ట్రంలో మాదిరిగానే జిల్లా స్థాయి ఫలితాల్లో బాలుర కంటే బాలికలే ఉత్తీర్ణత శాతం అధికంగా ఉంది. ఈ ఫలితాల్లో ప్రయివేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ రెసిడెన్సియల్ కళాశాల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండటం విశేషం. 6 అంబేద్కర్ గురుకుల కళాశాలలు ఆరింటిలో వంద శాతం ఉత్తీర్ణత ఉంది. మార్కులు కూడా ప్రయివేటు కళాశాలల విద్యార్థులతో పోటీపడి సంక్షేమ కళాశాలల్లోని విద్యార్థులకు వచ్చాయి.

అనంతపురం జిల్లాలో మొదటి సంవత్సరం పరీక్ష 22,824 మంది రాస్తే 14,439 మంది పాసయ్యారు. 63 శాతం ఉత్తీర్ణత ఉంది. అదే సత్యసాయి జిల్లాకు సంబంధించి 11,173 మంది పరీక్ష రాస్తే 6368 మంది పాసయ్యారు. 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో అనంతపురం జిల్లాలో 19,541 మంది పరీక్ష రాశారు. ఇందులో 15,632 పాసయ్యారు. 80 శాతం ఉత్తీర్ణత శాతముంది. సత్యసాయి జిల్లాలో ద్వితీయ సంవత్సరం పరీక్ష 8952 మంది రాశారు. ఇందులో 6986 మంది ఉత్తీర్ణులయ్యారు. 78 శాతం ఉత్తీర్ణత ఉంది.

సత్తా చాటిన గురుకుల విద్యా సంస్థల విద్యార్థులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంబేద్కర్ గురుకుల కళాశాలల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో సత్తా చాటారు. జిల్లాలో 13 కళాశాలలుండగా ఆరింటిలో వంద శాతం ఉత్తీర్ణత వచ్చింది. నాలుగు కళాశాలల్లో 97 శాతం రాగా తక్కిన వాటిల్లో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు డిసిఒ కె.జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కురుగంటకు చెందిన రమణి అనే విద్యార్థిని ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో 982 మార్కులు సాధించింది. అదే కళాశాలలో గ్రీష్మ అనే బాలిక బైపిసిలో 985 మార్కులు సాధించింది. సిఇసిలో సుచరిత 957 మార్కులొచ్చాయి. బ్రహ్మసముద్రం కళాశాలలో హాసినీకి హెచ్ఇసిలో అత్యధికంగా 850 మార్కులొచ్చాయి.

శ్రీసత్యసాయి జిల్లా లో ఎంపీసీలో 980 సాధించిన పూలకుంట మధు

రైతుబిడ్డ ప్రతిభ

చిలమత్తూరు : శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామానికి చెందిన పూలకుంట బిందు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటింది. తుమ్మలకుంట గ్రామానికి చెందిన రైతు భాస్కర్ రెడ్డి, సరిత దంపతుల కుమార్తె పూలకుంట బిందు మండల కేంద్రంలోని డివిఅండ్ఆర్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 980 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపల్ భీముడు నాయక్, గ్రామస్తులు అభినందించారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో కొత్తచెరువుకు చెందిన వర్షిణి 466 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచింది.

2022 నుంచి మొదటి సంవత్సరం

సంవత్సరం	పరీక్షకు హాజరైనవారు	పాసైనవారు	శాతం
2022	30356	13878	46
2023	25249	14504	57
2024	21826	13115	60
2025	22824	14439	63

2022 నుంచి ద్వితీయ సంవత్సరం

సంవత్సరం	పరీక్షకు హాజరైనవారు	పాసైనవారు	శాతం
2022	28110	15441	55
2023	25126	16943	67
2024	15653	12210	78
2025	19541	15632	80

'కంపెనీలకు వరం...రైతులకు శాపం'

సదస్సులో ప్రసంగిస్తున్న ఎపి రైతుసంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్

◆ సోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో రైతులకు నష్టం
◆ ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్
◆ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుపై అనంతలో సదస్సు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కంపెనీలకు వరంగా మారనుండగా రైతులకు శాపంగా పరిణమించాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. 'విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు రైతుకు శాపమా... వరమా అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో శనివారం సదస్సు నిర్వహించారు. ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో ఎపి రైతుసంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సిద్ధమైందని తెలిపారు. 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసమని 1.90 లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో అదానీకి 75 వేల ఎకరాలు కాగా, అంబానికి 46,555 ఇవ్వాలన్న ప్రతిపాదనలున్నట్టు వివరించారు. ఈ భూములన్నింటినీ లీజుల పేరుతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఏడాదికి ఎకరానికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం చెబుతోందన్నారు. ఆ భూములకు ఎటువంటి రక్షణ అన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే ఉందని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను కంపెనీలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం పొందుతున్నాయన్నారు. కంపెనీలు రుణం చెల్లించకుంటే రైతు భూముల పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదని చెప్పారు. ఇప్పుడు లీజు కుదుర్చుకుంటున్నది 30 సంవత్సరాలకు అని తెలిపారు. 30 సంవత్సరాల తరువాత భూములు వెనక్కి ఇస్తే ఎవరి హద్దులు ఏమిటో కూడా తెలియని స్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ద్వారా వచ్చే పర్యావరణ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటున్న దాఖలాల్లేవని తెలిపారు. రాజస్తాన్‌లో ఈ రకంగా ఏర్పాటైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రంపై పరిశీలన జరుపగా ఉష్ణోగ్రతల్లో తేడాలున్నాయని తెలిసిందని వివరించారు. ఇక్కడా అటువంటి వాతావరణ మార్పులొస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పవని తెలిపారు. ఇవి చాలావన్నట్టు పంప్డ స్టోరేజీ పద్ధతుల్లో నీటి వసతి ఉన్న చోట ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అతి తక్కువగా నీటి వసతి ఉన్న అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే వీటి ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతుండటం గమనార్హమన్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లను వీటికి వినియోగిస్తే వ్యవసాయం పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఇప్పటికే ఏర్పాటైన ఎన్‌పికుంటలో చూస్తే స్థానికంగా ఉపాధి లభించిన దాఖలాలుల లేవన్నది స్పష్టమైందన్నారు. ఏ రకంగా చూసినా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కార్పొరేట్లకు కాసులు కురిపించేవిగా ఉండగా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం.బాషా, ఎపి రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరి, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఉపాధ్యక్షులు విరూపాక్షి, రాజారాంరెడ్డి, బిహెచ్.రాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వలి, సుధాకర్, పోతులయ్య, కదిరప్ప, ఎంకె.వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకి, రాహుల్, సువర్ణమ్మ, నాగమ్మ, రైతులు పాల్గొన్నారు.

550 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి హిందూపురం

హిందూపురం పట్టణానికి చెందిన ట్రినిటీ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా, కార్యదర్శి ఉషారాణి ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 550 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 180 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సందర్భంగా శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రేణు, డాక్టర్ నికిత, డాక్టర్ స్రవంతి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ట్రినిటీ అధ్యక్షులు కుమార్ రాజా మాట్లాడుతూ శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి బెంగళూరు కంటి వైద్యశాలలో నిర్వహిస్తామన్నారు.

19న రన్ ఫర్ జీసస్

ప్రజాశక్తి-హిందూపురం

గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మత పెద్దలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ప్రాధాన్యతను పట్టణ ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19న ఉదయం 6 గంటలకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని కార్యక్రమ సమన్వయకర్త, కార్యదర్శి డాక్టర్ నాగేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్, క్రిస్టియన్ లీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ ఎస్.సూర్య ప్రకాష్, సొల్మన్ రాజ్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, సి అండ్ ఐ జి మిషన్ చర్చి మిషన్ కాంపౌండ్ పాస్టర్ రెవరెండ్ స్టీఫెన్ రాజ్, సాల్మన్ రాజ్, అరుణ్ కుమార్, దేవరాజ్, ఆంజినేయులు రూబేన్ పాల్, డేవిడ్, డేనియల్ పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిపై అసభ్యకర పోస్టులు తగదు

ప్రజాశక్తి హిందూపురం

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి అసభ్యకరమైన పోస్టులు పెట్టడం, వ్యాఖ్యలు చేయడంపై వైకాపా నాయకులు స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వైసిపి నాయకుడు వేణురెడ్డి ఆధ్వర్యంలో సిఐ రాజగోపాల్ నాయుడును కలిసి ఫిర్యాదు అందించారు. ముద్దిరెడ్డిపల్లికి చెందిన టిడిపి కార్యకర్త మోహన్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి అనుచితంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రేపు ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ రద్దు : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఈ నెల 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వ సెలవు దినం కావడంతో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'ను రద్దు చేస్తున్నట్లు ఎస్పీ వి.రత్న శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదులు అందజేసేందుకు రావొద్దని ఎస్పీ తెలిపారు.

మాల్యవంతంలో ఫాదర్ ఫెర్రర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలోని మాల్యవంతం ఎస్సీ కాలనీలో ఆ కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌డిటి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కాంస్య విగ్రహాన్ని శనివారం ఆర్‌డిటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాలా ఫెర్రర్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఫాదర్ ఫెర్రర్‌ను జిల్లా ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని దేవుడిగా కీర్తిస్తున్నారని తెలిపారు. మాల్యవంతంలో పలువురు ఆర్‌డిటి సహకారంతో అభివృద్ధి సాధించారన్నారు. ఆర్‌డిటి సహకారంతో ఉన్నత చదువులు చదివి బెంగుళూరు లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న తమ పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఓబుళమ్మ, కుళ్లాయప్ప 'స్పందించు–సాయమందించు'కు రూ. 50వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం విశాల ఫెర్రర్‌ను మహిళా సంఘాల సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌డిటి రీజనల్ డైరెక్టర్ ప్రమీల, ఉద్యోగులు క్రిష్ణ, వెంకటేష్. కావేరి, మధు, శివ, నాగరాజు, వీరనారప్ప పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విశాల ఫెర్రర్, మాల్యవంతం గ్రామస్తులు

ఎల్ఆర్‌జి కళాశాలకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

కెఎస్.చందనప్రియ

సి.రంగస్వామి

తనూషా

వికాస్

మనోజ్

ప్రజాశక్తి - హిందూపురం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో హిందూపురం రూరల్ మండలం కిరికెర వద్ద ఉన్న ఎల్ఆర్‌జి కళాశాలకు రాష్ట్రస్థాయి ర్యాంకులు వరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రామిరెడ్డి ప్రజాశక్తికి తెలిపారు. సీనియర్ ఎంపీసీలో చందన ప్రియ 990, రంగస్వామి 988, సాయి ప్రణతి 988, బైపీసీలో తనుషా 987, ఎంఈసిలో వికాస్ 977, సీఈసీలో అశ్విని 976 మార్కులను సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో మనోజ్ 462, బైపీసీలో చంద్ర చేతన 436, ఎంఈసిలో శ్రీ సాయి దర్శిని 489, సీఈసీలో అంజూమ్ నిఖత్ 485 మార్కులు సాధించారన్నారు. కళాశాలలో 100శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ బాలసుందరం, ఏవో సంజీవరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన బాలయేసు విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో 'బాలయేసు' సత్తా

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం పట్టణంలోని బాల యేసు కళాశాల విద్యార్థులు ఫలితాల్లో సత్తా చాటారు. సీనియర్ ఎంపీసీలో షీమ సాదియా 988 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ శౌరిరెడ్డి, ఛైర్మన్ బలరామిరెడ్డి, కరెస్పాండెంట్ బాలప్రతాప్ రెడ్డి తెలిపారు. సీనియర్ ఎంపీసీలో ప్రహర్ష 983, బైపీసీలు శ్రీలాస్య 946, జ్యోతి డోరిస్ 930, సిఇసిలో డింపుల్ 937, జూనియర్ ఎంపీసీలో హేమ 462, శ్రావణి 459, యశ్విని 457, జూనియర్ బైపీసీలో అమూల్య 419, సాయి చెందిన 414, సీఈసీలో రాణి 468, ఎంఈసిలో గ్రంథ హారిక 471 మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులు, అందుకు సహకరించిన కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ఫలితాల్లో 'సువర్ణ భారతి' టాప్

ప్రజాశక్తి హిందూపురం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో హిందూపురం సువర్ణ భారతి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఫలితాలపై కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రిన్సిపల్ నీలకంఠారెడ్డి, ఏవో అనిల్ ప్రజాశక్తికి వివరించారు. కళాశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తా చాటుతున్నారని చెప్పారు. ఈ ఏడాది బైపీసీలో చంద్రకళ 982, సీనియర్ సిఇసిలో ముష్రత్ భాను 953, సీనియర్ ఎంపీసీలో నిహారిక 987, మైత్రి 974, ఎంపీసీలో అమూల్య 987, జూనియర్ బైపీసీలో బి.అక్షిత 435 మార్కులను సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

అమూల్య

నిహారిక

అనూషా

అక్షిత

పిఆర్‌సి సాధనకై నేడు యుటిఎఫ్ చైతన్య సదస్సు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

12వ పిఆర్‌సి సాధన కోసం ఆదివారం కర్నూలు నగరంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాంతీయ చైతన్య సదస్సుకు జిల్లా నుంచి యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చైతన్య సదస్సు ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రతిఒక్కరూ సదస్సులో పాల్గొని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను, డిమాండ్లను ప్రభుత్వానికి బలంగా వినిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణనాయక్, జింక హరికృష్ణ, బిల్లే రామాంజనేయులు, హరిశంకర్, ఆంజనేయులు, హెచ్.రామాంజనేయులు, ప్రదీప్, మొయినుద్దీన్, బాలాజీ, యూనస్, ఇర్ఫాన్‌అలి, ఇలియాజ్, తదితరులు పాల్గొన్నారు.

'పురం' ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 82 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి హిందూపురం

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో హిందూపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 163 మంది విద్యార్థులకు గాను 97 మంది ఉత్తీర్ణత సాధించి 60 శాతం ఫలితాలు సాధించారన్నారు. మొదటి సంవత్సరం వత్తివిద్య కోర్సులో 154 మందికి గాను 99 మంది ఉత్తీర్ణత సాధించి 64.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 128 మంది పరీక్షలకు హాజరు కాగా 105 మంది ఉత్తీర్ణత సాధించి 82 శాతం ఫలితాలు సాధించారన్నారు. వృత్తివిద్య కోర్సులో 103 మంది పరీక్షలకు హాజరుకాగా 91 మంది ఉత్తీర్ణులై 88.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో లీబా సింధోస్ 955, సీఈసీలో అప్సాన 954, ఎంపీసీలో సుహానా 954, సానియా 913 మార్కులు సాధించినట్లు తెలిపారు. వృత్తివిద్య కోర్సుల్లో సుమియా 980, వాణి 978, కల్పన 971 మార్కులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ మార్పులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ అనూరాధా తో పాటు అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా సత్యసాయి గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పట్టణంలో శనివారం అశేష భక్తుల సాయి నామస్మరణ మధ్య సత్యసాయి గిరి ప్రదక్షిణ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని గణేష్ గేట్ నుంచి సత్యసాయి చిత్రపటాన్ని ప్రత్యేక రథంలో ఉంచి 7 కిలోమీటర్లు మేర లాగి భక్తిని చాటుకున్నారు. ప్రతి పౌర్ణమి ముందు రోజు ఈ రథాన్ని లాగడం ఆనవాయితీ. పట్టణం నుంచి గోకులం, ఎనుములపల్లి గణేష్ సర్కిల్, పెట్రోల్ బంకు మీదుగా కమ్మవారిపల్లి చింతతోపు నుంచి తిరిగి గణేష్ గేట్ వరకూ రథాన్ని లాగారు. గిరి ప్రదక్షిణలో దేశ, విదేశాల భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పదో తరగతి పూర్తయిన విద్యార్థులు చేసుకునే ఎంపిక వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు నిర్మిస్తుందని బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ తెలిపారు. పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డులో ఉన్న శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు శనివారం ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ హర్షవర్ధన్ మాట్లాడుతూ కళాశాల స్థాపించి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఉచిత శిక్షణకు 170 మందికి పైగా విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో కామర్స్ లెక్చరర్ కృష్ణయ్య, ఇన్‌ఛార్జి రమేష్, బిఎస్ఆర్ స్కూల్ ఫిజిక్స్ టీచర్ నాగరాజు, కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ నాగరాజు, శిరీష పాల్గొన్నారు.

మెటీరియల్‌ను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న హెడ్‌మాస్టర్ రాంప్రసాద్

పీడిత ప్రజల విముక్తికి 'మాకినేని 'కృషి

మాకినేని బసవ పున్నయ్యకు నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

పీడిత ప్రజల విముక్తి కోసం మాకినేని బసవ పున్నయ్య విశిష్ట సేవలందించారని సిపిఎం నాయకులు కొనియాడారు. మాకినేని బసవ పున్నయ్య వర్థంతి సందర్భంగా శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో మాకినేని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ మాకినేని చివరి వరకూ మార్క్సిజం, లెనినిజానికి కట్టుబడి పనిచేశారన్నారు. వీర తెలం గాణ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకుల్లో ఒకరన్నారు. సిపిఎం కార్యకర్తలుగా ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, బాబ్‌జాన్, ఆంజనేయులు, ముస్తఫా, ఫిరోజ్, రైతు సంఘం నాయకులు సుధాకర్‌రెడ్డి, రఫీ, రామసినాయక్, ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిముల రిలే నిరాహార దీక్షలకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

వక్ఫ్ బిల్లు సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ముస్లింలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. వారి దీక్షా శిబిరాన్ని శనివారం సిఐటియు నాయకులు జెవి. రమణ, టి.అయూబ్‌ఖాన్, ఎల్.ఆదినారాయణ, ఎస్.హైదర్‌వలి సందర్శించి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం ముస్లింల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలనే దురాలోచనతో వక్ఫ్ బిల్లును సవరణ చేసిందన్నారు. వక్ఫ్ కమిటీల్లో అన్యమతస్తులకు ప్రవేశం కల్పించేలా జీవోలు తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చి పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటేయడం ముస్లింలను మోసం చేయడమే అన్నారు. ఇకనైనా వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన జీవోలను వెంటనే రద్దు చేయాలని, లేనిచో ఈ బిల్లు రద్దయ్యేంత వరకూ వారు చేసే పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటామన్నారు. శిబిరంలో జామియా మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ నాయకులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'బ్లూమూన్' హవా

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని బ్లూమూన్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. బైపీసీ, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో తేజ వర్ధన్, పి.సభాహత్, ఎం.నికితభాయి స్టేట్ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో మరోసారి కదిరి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. వారిలో ఎన్.భువనేష్, ఆర్.మైథిలి, ఎన్.తేజస్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టౌన్ మొదటి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో సభాహత్ 985, ఫిర్దోస్ 952, ఎస్‌కె.అఫ్రా 931, రెడ్డి మన్విత 923, టి.నందిని 916 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఆర్.మైథిలి 963, ఎన్.తేజశ్విని 960, ఎం.సాయి చరివిత 956, సిహబ 951, మేఘన 938, సారియా సాధిక్ 928, ఎం.సంధాని 927, ఎస్.సానియా 924, సిఈసి విభాగంలో ఎం.నికితభాయి 964, పిఎస్.నాజియా 947, ఎస్.శ్రీలత 939, ఎస్దాని 934, మందాకిని 924 సాధించారు. ప్రథమ సంవత్సర బైపిసి విభాగంలో ఎస్.అఖిల 411/440, అప్సమహిన్ 403, సారా సృజన్ భాయ్ 396, రియా పరహిన్ 394, ఎంపీసీ విభాగంలో భువనేష్ 461, సాయిలహరి 452, కె.మోక్ష 449, రెడ్డిషాకీర్ 444 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో తేజవర్ధన్ 475/500, అజీజ 431, నిక్షయ్ 408 మార్కులు సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు అన్ని గ్రూపుల్లో అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన అధ్యాపకులను బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్, ప్రిన్సిపల్ మనోహర్‌రెడ్డి అభినందించారు. ఎం.శివశంకర్ మాట్లాడుతూ బైపిసి, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విభాగంలో స్టేట్ ర్యాంకులు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కళాశాలలో మొదటి నుంచే ఎంసెట్, ఐఐటి, నీట్, జేఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్స్ తదితర వాటిపై పూర్తిస్థాయిలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది నుంచి రాజస్థాన్ బన్సల్ వారిచే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

అకాల వర్షం.. అన్నదాతకు ఆగని వెతలు..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అకాల వర్షం ఈ వారంలోనూ జిల్లానూ వీడలేదు. అంతకు మునుపు తాడిపత్రి, శింగనమల ప్రాంతాల్లో పంటలకు నష్టం చేకూర్చగా, ఈ వారంలో పడిన వర్షం రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో నష్టాలను మిగిలిచ్చింది. గాలివానకు చేతికొచ్చిన పంటలు దెబ్బతింటున్నాయి. ప్రధానంగా ఉద్యానవన పంటలకు తీరని నష్టం సంభవిస్తోంది. గతేడాది కూడా ఇద రకంగా అకాల వర్షాలు రైతులకు నష్టాలు మిగిల్చాయి. ఇప్పుడు అదే పరిస్థితి ఉండటంతో ప్రధానంగా అరటి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అసలే ధరలేదని గుబులు చెందుతున్న తరుణంలో ఆకాల వర్షాలతో పంట చేతికొచ్చిన సమయంలో గాలివాన దెబ్బకు నేలకొరిగిపోతున్నాయి. ఉన్న పంటకు కూడా గాలివాన వలన ఎక్కడ నష్టం సంభవిస్తుందోనని ధర తక్కువైనా పంటను అమ్ముకునేందుకు రైతులు సిద్ధపడుతున్నారు. ఇప్పుడు రెండు రకాలుగానూ రైతులు నష్టపోతుండటం గమనార్హం. ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని ప్రకటించడం మినహా రైతుకు లాభం చేకూర్చే చర్యలేవి తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా పంటనష్ట పరిహారంలను తేల్చి రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంకో వైపు వచ్చే నెల సీజన్ ప్రారంభం కానుంది. రైతు భరోసాను ప్రభుత్వం ఈఖరీఫ్ ప్రారంభానికి ముందు అయినా ఇస్తుందా లేదా అని రైతులు ఎదురు చూస్తున్నారు.

ఈ వారంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు సంబంధించిన రాజకీయ వేడి తగ్గలేదు. ఆయన వచ్చి వెళ్లినప్పటి నుంచి అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. మధ్యలో ఎస్‌ఐ సుధాకర్ యాదవ్ స్పందించడంతో పోలీసులు కూడా ఈ వ్యవహారంలో కొంత జోక్యం చేసుకుని పోలీసు అధికారుల సంఘం కూడా మాట్లాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇలా ఈ వారంలో రాజకీయ దుమారం పెద్దఎత్తునే రేగింది. మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ గుంటూరులో అరెస్టు అయ్యారు. కియాలో కంపెనీలో ఇంజిన్ల దొంగతనం జాతీయంగానే చర్చనీయాంశమైంది. 900 ఇంజన్లు కంపెనీలో దొంగతనం గురైనట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఆ సంస్థ యాజమాన్యం మాత్రం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటనా వెలువరచలేదు. పోలీసు అధికారులు మాత్రం పూర్తి స్థాయి విచారణ చేపట్టి దొంగలను పట్టేస్తామని చెబుతున్నారు. విచారణ పూర్తయి అసలు దోషులు ఎప్పటిలోపు బయటకు వస్తారో చూడాల్సి ఉంది. ఇక ఈ వారంలో చోటు చేసుకున్న మరో ప్రధానమైన అంశం పోలీసులు వేదిస్తున్నారని తాడపత్రిలో ఒక బంగారు వ్యాపారి ఆత్మహత్య చేసుకోవడం చర్చనీయాంశమైంది. అంతకు మునుపు వారంలో మడకశిరలో బంగారు వ్యాపారి అప్పుల బాధతో కుటుంబమంతా చనిపోవడం జరిగింది.

'శ్రీసాయికృప' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

హేమంత్-983 నితిన్‌సాయి-983

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీసాయికృప జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కరస్పాండెంట్ కృష్ణతేజ తెలిపారు. సెకండ్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో ఎస్.హేమంత్-987, ఎస్.నితిన్ సాయికుమార్‌రెడ్డి-987 మార్కులతో టౌన్ టాపర్లుగా నిలిచారన్నారు. అలాగే ఎం.హేమంత్-983, బి.వినోద్-982, ఎస్.ఆయేషా-978, బి.శ్వేత-978, పి.మంజునాథ్ 976, ఎ. సర్వరాజు-972, ఎస్.తస్లీమ్-971, బి.యశ్వంత్-960, ఎస్.ఫయాజ్-960, ఎస్.మహమ్మద్ షరీఫ్-955, సీఈసీ విభాగంలో జి.రవి-957, జి.వెన్నెల-953, బైపీసీ విభాగంలో వై.యమున- 906 మార్కులు సాధించారన్నారు. ఫస్ట్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో వై.బాలాజీ-463, బి. పార్థసారథి-462, బి.భరత్ కిషోర్-462, ఎస్.వినయ్ 460, టీ.సౌజన్య కుమార్-459, వై.అర్చిత-459, వై.ఆదిత్య-459, బి.శిరీష-457, ఎస్.గౌతమి-455, డి.తేజస్వరూప్-454, బి.రవితేజ-450, సీఈసీ విభాగంలో ఎ.నేహా-452, బి.నందిని-443, సి.హర్షన్‌కుమార్-414 మార్కులు సాధించారన్నారు. ఇంతటి విజయానికి కారకులైన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు భగవంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, డోలా పెద్దిరెడ్డి, చంద్రశేఖర్, చాంద్ బాషా, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

స్పేస్ కళాశాలకు రాష్ట్ర ర్యాంకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని స్పేస్ కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. ఫస్ట్ ఇంటర్ ఎంపిసిలో వి.నదియా-465, తాహిద్-464, బైపిసిలో ఫరిహ అంజుమ్-424 మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్‌లో సంతోష్-989, సానియా-988, తాఫియ ఫిర్దోజ్-982, దినేష్-976(బైపిసి) మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ఎమ్మెస్ ప్రశాంత్ తెలిపారు. ప్రశాంత్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి ఆయన అభినందనలు తెలిపారు.

ఆర్‌డిటికి దాతల విరాళం

ప్రజాశక్తి-నల్లచెరువు

ఆర్‌డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ జయంతి సందర్భంగా శనివారం ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుకన్య ఆధ్వర్యంలో నల్లచెరువులో 'స్పందించు-సాయం అందించు' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక హైస్కూల్ తరపున హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో రూ. 7వేలు, ఎంఇఒలు తిరుపాల్ నాయక్ రూ. 5వేలు, చిన్నకృష్ణ రూ. 2వేలు, కెజిబివి స్కూల్ తరపున రూ. 2,300, దుకాణ షాపుల నుంచి రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అనిత, ఏపీసీ సుకన్య, సిఓలు జనార్ధన, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిటి సంస్థకు విరాళాలు అందజేస్తున్న ఎంఇఒలు, ఉపాధ్యాయులు

వైసిపి కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

నియోజకవర్గంలోని పలువురు వైసిపి కార్యకర్తలను శనివారం మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. అందులో భాగంగా మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆ గ్రామం వెళ్లి అతడిని పరామర్శించారు. అలాగే ఇనుగులూరు గ్రామానికి చెందిన రహంతుల్లా, ఓడిసి గ్రామానికి చెందిన రాజు, డబురువారిపల్లికి చెందిన చిన్నపరెడ్డి, కొండకమర్ల గ్రామానికి చెందిన ఆనంద్ కుమారుడు మహేష్ మృతి చెందగా వారి వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి, చింతమానుపల్లి సర్పంచి జగన్మోహన్‌చౌదరి, ఉన్నారు.

కొత్తచెరువు : మండలంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన బండి వినోద్ కుమార్తె రిషిక ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శనివారం ఆ గ్రామం వెళ్లి బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన గంగన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడగా ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, సర్పంచి గీతాబాయి, నాయకులు వాల్మీకి శంకర్, రెడ్డప్పరెడ్డి, నరసింహులు ఉన్నారు.

కొత్తచెరువులో బాధితులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

విజయకేతనం చూపిస్తున్న 'సీతారామయ్య' కళాశాల విద్యార్థులు, యాజమాన్యం

'సీతారామయ్య' విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణంలోని పార్థసారథినగర్‌లో ఉన్న సీతారామయ్య జూనియర్ కళాశాల విద్యార్థిను లు ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించారని కరస్పాండెంట్ సీతారామయ్య తెలిపారు. సెకండ్ ఇంటర్ ఎంపీసీలో పి.గాయత్రి-974, జె.గీత-969, పి.కీర్తన-968, సీఈసీలో యు. మాధవి-973, బి.శృతితనయ-959, ఫస్ట్ ఇంటర్ ఎంపీసీలో బి.హేమలత-446, ఎస్.అఫ్రీన్‌తాజ్-442, బైపిసిలో గుణశ్రీ-421, బి.పరిమళ-420, సిఈసిలో ఎస్.సుహిత-480, డి.వైష్ణవి-471 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంతటి విజయానికి కారణమైన కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థులు వారి తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

14న గిరిప్రదక్షిణ

కదిరి టౌన్ : ఈ నెల 14వ తేదీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఖాద్రీ కొండ(స్తోత్రాద్రి) గిరిప్రదక్షిణ చేయాలని శ్రీవారి భక్తులు తలపెట్టారు. సోమవారం ఉదయం 5.30 గంటలకు స్వామి సన్నిధికి చేరుకోవాలన్నారు. కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో శ్రీకొండల నరసింహ స్వామిగా వెలసిన కదిరి కొండ వద్దకు చేరుకొని గిరిప్రదక్షిణ ప్రారంభిస్తామన్నారు.

'మంగళకర' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఇంటర్ ఫలితాల్లో మండలంలోని జగరాజుపల్లి మంగళకర విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్ట్ ఇంటర్‌లో 324 మందికి 221 మంది, సెకండ్ ఇంటర్‌లో 365 మందికి 302 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇంటర్‌లో ఎంపీసీలో హెచ్.నాగలక్ష్మి-463, ఎన్.గీతిక-461, ఎం.సుమిత్ర-459, సి.సుస్మిత- 458, సి.సౌమ్య-457, ఈ.తేజశ్విని-454, బైపిసిలో పి.సోఫియా-420, నవ్యశ్రీ-419, కావ్యశ్రీ- 418, ఎంఈసిలో కె.చంద్రకళ-458, సీఈసీలో ధ్యానచందర్-431, కె.హరిప్రసాద్-430 మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్ ఎంపీసీలో డి.తౌఫిక్-978, డి.ధనుష్-975, ఎన్.కార్తీక్‌రెడ్డి-962, బైపిసిలో బి.రక్షిత-956, బి.శశికళ-939, సీఈసీలో సాయిదీపిక-941 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల ఛైర్మన్లు సురేష్‌కుమార్, ఆర్యప్రకాశ్, ఏఓ జయచంద్రారెడ్డి, సిబ్బంది అభినందించారు.

నాగలక్ష్మి-463 గీతిక-461 సుమిత్ర-459

సుస్మిత-458 సౌమ్య-457 తేజశ్విని-454

విజ్ఞాన్ విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో పట్టణంలోని శ్రీవిజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ఛైర్మన్ వీరేష్ తెలిపారు. ఫస్ట్ ఇంటర్‌లో పి.హరిత-490, ఈ.స్వాతి-478, ఎన్.నిహారిక-460, ఎం.మనిశేఖర్-450 మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్‌లో వై.గౌతమి-920, చందన-910, డి.వనజ-900 మార్కులు సాధించారు. ఛైర్మన్ వీరేష్ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు అందరూ అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చారన్నారు. ప్రిన్సిపల్ జి.మనోహర్, ఎం.రమణ నాయక్ విద్యార్థులు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

ఎపి గ్రామపంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ కార్యదర్శుల జిల్లా కమిటీ సభ్యులు

పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎపి గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, ఉపాధ్యక్షుడు శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ ఓం ప్రకాష్, గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షుడిగా దాదిరెడ్డి విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వర్, గౌరవాధ్యక్షులుగా జయపాల్‌రెడ్డి, ట్రెజరర్‌గా శ్రావణ్, అడిషనల్ జనరల్ సెక్రటరీస్‌గా శ్రీకాంత్, జనార్దన్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ధనలక్ష్మి, దివాకర్, ఇల్లు రాము, కెంచరాయప్ప, ఉపాధ్యక్షులుగా అనిత, రాజశేఖర్, చంద్రకాంత్, గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విజయనాయక్, ధనుంజయ్, విశ్వనాథ్, చంద్రమోహన్, డివిజన్ ఇన్‌ఛార్జి సెక్రటరీలుగా మహమ్మద్‌అలీ, చక్రవర్తి, సుధాకర్‌రెడ్డి, వరదరాజులు, మహిళా వింగ్ సెక్రటరీలుగా త్రివేణి, రిజ్వాన, మమతా, పబ్లిసిటీ సెక్రటరీగా సత్య, యోగేశ్వర్, రమణప్ప, సురేష్, ఈసీ మెంబర్లుగా నరసయ్యగౌడ్, ఎ.ప్రసాద్, బాషా, సాయి జయశంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి రథోత్సవం

ప్రజాశక్తి-బుక్కపట్నం

బుక్కపట్నంలో వెలసిన లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రధానార్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, యజ్ఞాలు, హోమం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి రథంలో కొలువుదీర్చారు. అనంతరం హరినామ స్మరణ మధ్య మడుగుతేరును కదిలించారు. రథోత్సవం సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎస్ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పరిగి

లక్ష్మీనారాయణ(ఫైల్)

స్థానిక బోయపేట సమీపంలో శనివారం తెల్లవారుజామున కారు అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు.. మడకశిర మండలంలోని మనూరు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ మిత్రుడు విజయ్‌తో కలిసి కారులో బెంగళూరు నుంచి స్వగ్రామం బయ ల్దేరారు. మార్గమధ్యలో బోయపేట చెరువు సమీపంలో కుక్క అడ్డు రావడంతో తప్పించబోగా కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందగా, విజయ్‌కు గాయాల య్యాయి. స్థానికులు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది అక్కడికి చేరుకుని విజయ్‌ను హిందూ పురం ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ రంగడు యాదవ్ కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు.

వాటర్ ట్యాంక్‌పై నుంచి పడి వ్యక్తి..

ప్రజాశక్తి-పావగడ

వాటర్ ట్యాంక్ ఎక్కుతుండగా జారి పడడంతో తలకు బలమైన గాయమై వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం పట్టణంలోని కనుమాన్‌చెర్లులో చోటుచేసుకుంది. పట్టణంలోని కనుమాన్‌చెర్లు ప్రాంతానికి చెందిన శివన్న(45) వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కుతుండగా జారి కింద పడిపోయాడు. స్థానికులు అతడిని వెంటనే పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పావగడ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

కట్టెల డిపోలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక ఉర్దూ పాఠశాల సమీపంలో ఉన్న కట్టెల డిపోలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు.. చీమల చిరంజీవి అనే వ్యక్తి కట్టెల డిపోను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్నారు. అక్కడ కట్టెల మొద్దులను నిల్వ ఉంచారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆ మొద్దులు అంటుకొని పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. దీంతో పుట్టపర్తిలో ఉన్న ఫైర్ ఇంజిన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో రూ. 4 లక్షల దాకా నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

పొలాల్లో కేబుల్ వైర్లు చోరీ

బత్తలపల్లి : మండలంలోని నల్లబోయనపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పలువురు రైతుల వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ కేబుల్ వైర్లు చోరీకి గురయ్యాయి. బాధిత రైతులు తెలిపిన వివరాలు.. నల్లబోయనపల్లి గ్రామానికి చెందిన రైతులు మల్లికార్జునరెడ్డి, దామోదర్‌రెడ్డి, బానం చంద్రశేఖర్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డి, పృథ్వీ నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకరరెడ్డి. నరసింహరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డితో పాటు మరికొందరు చీనీ పంట సాగు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వారి పొలాల్లో మోటారుకున్న కేబుల్ వైరును కత్తిరించుకుని ఎత్తుకెళ్లారు. శనివారం బావుల వద్దకు వెళ్లిన రైతులు కేబుల్ వైరు చోరీకి గురైనట్లు గుర్తించారు. పోలీసులు స్పందించి ఇలాంటి దొంగతనాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

శ్రీసత్యసాయి కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 119 మంది పరీక్షలకు హాజరవగా 83 మంది(70%) ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో మొత్తం 146 మంది పరీక్షలకు హాజరవగా 103 మంది (71%) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ గంగాధర్, ఏవో కేశవయ్య తెలిపారు. ఘన విజయాన్ని అందించిన అధ్యాపకులు, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.

వాసవి కళాశాల విద్యార్థినుల విజయ దుందుభి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీవాసవి కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారని డైరెక్టర్లు ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, శివశంకర్ తెలిపారు. ఎంపీసీలో ఓ.వర్షిత-987, ఎస్.సానియా -986, ఎస్.కీర్తన-986, జే.అఖిల-985, సి.సుప్రియ-985, ఎస్.సిరి-985, బైపీసీలో ఎస్.శాంతియా-987, ఏ.దివ్య-984, జి.కీర్తి-983, జూనియర్ ఎంపీసీలో ఎస్.దీక్షిత-465, వి.వర్ష-465, బి.కీర్తి, ఏ.జానకి, యు.హిరణ్మై, టి.నాగసవ్య, బి.సాయిప్రవల్లిక, డి.సమీరా వీరంతరూ 464 మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీలో పి.దీపిక-433, ఏం.అక్షయ-431, టీ.కీర్తన-431, ఈ.లేఖ్యవర్ధిని, జికల్పన-427 మార్కులు సాధించారు. ఎస్.ఫర్జానా 485, కె.రుచితభాయి-487, జె.మౌనిక-484, వి.సుమలత-483, జి.భువన-480, బి.రూపా-474, ఏ.నవ్యకళా-471, సి.నందిత-465, జి.రాఫీబాసుల్తానా 460 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం-87శాతం, ద్వితీయ సంవత్సరంలో 92శాతం ఉత్తీర్ణత సాధించారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు

IN THE COURT OF THE III rd ADDL JUNIOR CIVIL JUDGE (EXCUSE COURT) ANANTHAPURAMU
O.S. No:1510/2024

Between:
State Bank of India, Tapovanam Branch, Anantapuramu. **...Plaintiff**
And
Theerupalli Naveen Kumar **...Defendant**

Notice to Defendant

To,
Theerupalli Naveen Kumar S/o T.Chalapathi, Business, D.No:9-77, Main Road, Gajuluntapalli village, O.D.Cheruvu Mandal, Sri Satya Sai Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 25-04-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

A.Suresh Kumar, Advocate, Ananthapuram. Cell: 9440204098.

IN THE COURT OF THE IVTH ADDLE DISTRICT AND SESSIONS JUDGE AT MADHUGIRI
R.A. No:5057/2024

Between:
Anjinappa and another **...APPELLANTS**
V/S
Anjinappa and others **...RESPONDENTS**

To,
6.Ramakrishnappa S/o late Appaiah, aged about 73 years,
7. Lakshmamma W/o late Hanumanthappa, aged about 71 years Both are R/o Cherukuru village, Roddam Mandal, Penukonda Taluk, Sri Sathya Sai Dist. A.P.

PAPER PUBLICATION

WHEREAS, the appellant has preferred the above appeal against the respondents to set aside the judgment and decree passed by the Senior Civil Judge and JMFC at Pavagada passed in O.S.No.75/2021 dated 10-12-2024. You the respondents No.6 and 7 stated above is herein called upon to appear before this Hon'ble court at 11-00 AM on 04-06-2025 either in person or through your counsel or agents. If you fail to appear this court, the matter will be heard and decided as exparte with respect to subject matter of the suit in your absence and such orders or decree will be binding upon you.

Given under the hand and seal of the court this day of 11-04-2025.

(By order of the Court)

R.T.Mallikarjunaiah, Advocate for plaintiff.
Chief Ministerial Officer IVth Addl. Dist. and Sessions judge.Madhugiri

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కదిరి
E.P.No:82/2024 in O.S. No:271/2023

Between:
గోళ్ళ విమలమ్మ **...Decree Holder**
మరియు
తిప్పలూరి మహ్మద్‌రఫీ S/o చాంద్‌బాషా, బ్యాంకు స్ట్రీట్ నంబులపూలకుంట గ్రామము మరియు పోస్టు, నంబులపూలకుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. **...Judgement Debitor**

పై E.P.లో Decree Holder (E.P 82/2024 in O.S.271/2023) గా పై కోర్టు నందు E.P షెడ్యూలు ఆస్తిని రిజిస్ట్రేషన్ కోసం E.P దాఖలు చేసియున్నారు. సదరు పై E.P.లో మీ హాజరు నిమిత్తం పై కోర్టువారు 30-04-2025వ తేదిన వాయిదా వేసినారు. సదరు E.P.లో పై కోర్టు నందు మీరు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలసినదిగా ఆదేశించడమైనది. అట్లు మీరు హాజరు కాని యెడల పై E.P.లో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

బి.రామస్వామి, M.A., B.L
అడ్వకేట్, కదిరి

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సత్తా

శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ కళాశాలలు, కెజిబివి, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కార్పొరేట్, ప్రయివేటు కళాశాలలకు ధీటుగా ఫలితాలు సాధించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు మెరుగుపడడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అయ్యింది. పలు కళాశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రతిభ చాటిన గోరంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు

గిరిజన గురుకుల విద్యార్థినుల విజయ ఢంకా

ప్రజాశక్తి-కదిరిటౌన్

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని హిందూపురం రోడ్డులో గట్లు వద్ద ఉన్న గిరిజన కళాశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో మూడే చామంతి భాయ్-982 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే మూడే రాణి-969, భూక్య నాగేశ్వరి-953, కరంతోటి సాయి తేజశ్విని-952, మూడే జయంతి-949, కొర్ర పావని-931, మెగావత్ పూజ-908, కొర్ర ప్రియాంక-902, ఎంపిసిలో డి.మేఘన-949, పూజిత-929 మార్కులు సాధించారు. ప్రిన్సిపల్ వెంకట రామానాయుడు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ గురుకుల కళాశాల విద్యార్థినులు మంచి మార్కులతో విజయ ఢంకా మోగించారన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులు, అందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ అభినందించారు.

ప్రతిభ చాటిన కదిరి పట్టణ సమీపంలోని గిరిజన పాఠశాల విద్యార్థినులు

మౌనిక అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ, అరుణమ్మ దంపతుల కుమార్తె మౌనిక ఫస్ట్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 465/470 మార్కులు సాధించినట్లు పీఈటి లక్ష్మీనారాయణ తెలిపారు. మౌనిక రామాపురం జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి వరకూ చదివిందని, పదో తరగతిలో 578 మార్కులు సాధించిందని తెలిపారు. ఆర్‌డిటి సెట్‌లో ప్రతిభ చాటి సంస్థ సహకారంతో విజయవాడలోని శ్రీచైతన్య కాలేజీలో ఇంటర్ చదువుతోంది. మౌనిక పాఠశాల స్థాయిలో జాతీయ జూనియర్ బాల్ బాడ్మింటన్ గేమ్స్‌లో కూడా పాల్గొనిందని తెలిపారు.

కొత్తచెరువు శ్రీసత్యసాయి కళాశాలలో..

కొత్తచెరువు : స్థానిక శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్‌లో 166 మందికి గానూ 44 మంది(28.39 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ జ్యోతిర్లత తెలిపారు. ఒకేషనల్ గ్రూపులో 69 మందికి గానూ 21 మంది(33.33 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇంటర్‌లో 115 మందికి 58 మంది(50.08శాతం), ఒకేషనల్ గ్రూపులో 38 మందికి 19 మంది(50శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపిసిలో నవరత్న-963, బైపిసిలో ఎం.చందన-953 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. ఫస్ట్ ఇంటర్‌లో ఎంపీసీలో జి.సాహితీరెడ్డి-450 మార్కులు సాధించారని ఆమె తెలిపారు.

కెజిబివి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-తనకల్లు

స్థానిక కెజిబివి విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ కె.అమీదాబీ తెలిపారు. ఫస్ట్ ఇయర్ బైపీసీ గ్రూపులో 82 శాతం, సెకండ్ ఇయర్ ఎంఈసి గ్రూపులో 99శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్‌లో బైపిసి గ్రూపులో ప్రవేశానికి ఈ నెల 22వ తేదీ లోపు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

గోరంట్ల కెజిబివి విద్యార్థినుల ప్రభంజనం

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలోని మందలపల్లి వద్ద ఉన్న కెజిబివి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. వారిలో మౌనిక-916, శ్రీవల్లి-908, లోకేశ్వరిబాయ్- 467, నివేదిత-477

మార్కులు సాధించారన్నారు. సెకండ్ ఇంటర్‌లో 24 మంది పరీక్షలు రాయగా వంద శాతం, ఫస్ట్ ఇంటర్‌లో 33 మందికి 26 మంది(79శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు.

గుడిబండ ఎంజెపిలో వంద శాతం ఉత్తీర్ణత

గుడిబండ : స్థానిక ఎంజెపి కళాశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ప్రసాద్ తెలిపారు. మొత్తం 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో ప్రిన్సిపల్‌తో పాటు కళాశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

గుడిబండలో ..

గుడిబండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ యశ్వంత్‌కుమార్ తెలిపారు. ఫస్ట్ ఇంటర్‌లో 143 మందికి 82 మంది(57శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇంటర్‌లో 71 మందికి 61 మంది(86శాతం) ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపల్, సిబ్బంది అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో కదిరిలో ప్రతిభ చాటిన జూనియర్ కళాశాల విద్యార్థినులు

తలుపులలో..

తలుపుల : స్థానిక జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్‌లో 98 మంది పరీక్షలు రాయగా 50 మంది(52 శాతం) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ అశోక్ కుమార్ తెలిపారు. వారిలో శ్రీసంగీత-444, పి.శైలజ-384 మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్‌లో 78 మందికి 75 మంది(96శాతం) ఉత్తీర్ణత సాధించారు. తేజశ్విని 969, పర్‌నాజ్-921, ఈ.శైలజ-891 మార్కులు సాధించారు. కెజిబివిలో ఫస్ట్ ఇంటర్‌లో 62శాతం, సెకండ్ ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించామని ఎస్‌ఒ మోహనమ్మ తెలిపారు. విజయలక్ష్మి 954మార్కులతో కాలేజ్ టాపర్‌గా నిలిచిందన్నారు.

అమడగూరులో..

అమడగూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇంటర్‌లో 49 మందికి 47మంది(96శాతం), ఫస్ట్ ఇంటర్‌లో 85 మందికి 64 మంది(75శాతం) ఉత్తీర్ణత సాధించారు. తుమ్మల గ్రామానికి చెందిన నూర్ మహమ్మద్-940(ఎంపీసీ), సబీహా 906(బైపీసీ) మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాలలో సెకండ్ ఇంటర్‌లో వంద శాతం, ఫస్ట్ ఇంటర్‌లో 90 శాతం ఫలితాలు సాధించారు. మండల టాపర్‌గా అమృత-949(బైపీసీ) నిలిచింది. అలేఖ్య-878, ఉమాశంకర్- 816, గౌతమి-451, రక్షిత-381, స్పందన-383 మార్కులు సాధించారు. కెజిబివిలో గీత-892, రక్షిత-863, భవాని-861, పూజిత-390, యామిని-362, వాసవి-350 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపల్ ప్రభాకర్, శ్రీనివాసులు అభినందించారు.

కొడిగెనహళ్లి విద్యార్థుల ప్రతిభ..

పరిగి : మండలంలోని కొడిగెనహళ్లి గురుకుల కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 124 మందికి 119 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.మంజునాథ్-977, మహమ్మద్ రఫీ-976, వై.మహేష్-969, ఎం.నందివర్ధన్-944 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇంటర్‌లో 124 మందికి 109 మంది ఉత్తీర్ణులయ్యారు. వై.కృష్ణ-461, బి.హర్షవర్ధన్-461, గొల్ల మహేష్-427, కెఎం.హరీష్-482, కె.కార్తీక్-478 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ఎ.జలజ తెలిపారు.

తాడిమర్రిలో..

తాడిమర్రి : ఇంటర్ ఫలితాలల్లో స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ సురేష్‌బాబు తెలిపారు. సెకండ్ ఇంటర్‌లో 26 మందికి 20 మంది ఉత్తీర్ణులయ్యారు. జి.సబిహ 900, ఎస్.సిరింతాజ్-789, ఆర్.సునీత-542 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇంటర్‌లో 57 మందికి 30 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్.దీపిక-389, బి.యమున- 380, ఎం.దినేష్‌రెడ్డి-377, ఎస్.అఫ్రిన్-376, టి.బాలరాజు-342 మార్కులు సాధించారు.

టేకులోడు గురుకులంలో..

చిలమత్తూరు : ఇంటర్ ఫలితాల్లో టేకులోడు గురుకుల కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఫస్ట్ ఇంటర్‌లో 81 శాతం, సెకండ్ ఇంటర్‌లో 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. డివిఅండ్‌ఆర్ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్(జనరల్) 81 శాతం, ఒకేషనల్ 51 శాతం, సెకండ్ ఇంటర్‌లో జనరల్ 81 శాతం, ఒకేషనల్ 51 శాతం ఉత్తీర్ణత సాధించారు. పూలకుంట బిందు-980(ఎంపీసీ) మార్కులు సాధించడంతో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ భీముడునాయక్, కళాశాల బృందం అభినందించారు.

రొద్దం కెజిబివిలో వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రొద్దం

ఇంటర్ ఫలితాల్లో స్థానిక కెజిబివి విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ నాగరత్న తెలిపారు. ఫస్ట్ ఇంటర్ పరీక్షలకు 31 మంది హాజరు కాగా 31 మంది (వంద శాతం) ఉత్తీర్ణత సాధించారు. వారిలో జి.యశస్విని-435, జి.లావణ్య 432, కె.నిర్మల-425 మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్‌లో 22 మందికి హాజరు కాగా 22మంది(వంద) శాతం ఉత్తీర్ణత సాధించారు. వారిలో కె.పావని 928, ఈ.కీర్తన-918 మార్కులు సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ మద్దిలేటి తెలిపారు. సెకండ్ ఇంటర్‌లో 64 మంది పరీక్షలు రాయగా 38 మంది(59శాతం) పాసై య్యారు. వారిలో సౌజన్య-929(బైపిసి), గీతిక-902, హెచ్‌ఈసి హరిత-792, రజిని-788 సాధించారన్నారు. ఫస్ట్ ఇంటర్‌లో 94 మందికి 30 మంది(32శాతం) పాసైయ్యారు.

రొద్దంలో ప్రతిభ చాటిన కెజిబివి, జూనియర్ కళాశాల విద్యార్థినులు

ప్రతిభ కనబరిచిన తలుపుల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు